(మొదటి పేజీ తరువాయి)

## కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయరు

ఎదుట ఆందోళన నిర్వహించారు. అనంతరం సోనియాగాంధీకి పోస్ట్ కార్డులు పోస్ట్ చేశారు. ఎమ్మెల్సీ కవిత మాట్లాడుతూ, ఏపీ సీఎం చంద్రబాబును పిలిచి ప్రజాభవన్ లో హైదరాబాద్ బిర్యానీ పెట్టి గోదావరి నీళ్లను గిఫ్ట్ గా ఇచ్చిందే రేవంత్ రెడ్డి అన్నారు. కేసీఆర్ కలలో కూడా తెలంగాణకు నష్టం చేయబోరని అన్నారు. అసెంబ్లీ సమావేశాలు పెట్టి ఆరు గ్యారంటీలు, కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీలపై చర్చించే సత్తా ఉందా అని నిలదీశారు. గ్యారంటీలపై, మహిళలకు, పింఛన్లు పొందే అవ్వాతాతలకు చేసిన మోసంపై చర్చిద్దామా అన్నారు. 2016లో అసలు పోలవరం %-% బనకచర్ల లింక్ ప్రాజెక్టు అనే ప్రస్తావనే లేదన్నారు. అబద్ధాలు ఆడటం రేవంత్ రెడ్డికి అలవాటుగా మారిందన్నారు. హామీల అమలు నుంచి ప్రజల దృష్టి మరల్చడానికి తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. రేవంత్ రెడ్డి తాను ముఖ్యమంత్రి అన్న విషయం గుర్తించి హుందాగా వ్యవహరించాలని హితవు పలికారు. బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించకుండా ఎన్నికలకు వెళ్తే కాంగ్రెస్ పార్టీని ప్రజలు క్షమించబోరని అన్నారు.పింఛన్లు పెంచాలని, మహిళలకు రూ.2,500 ఇవ్వాలని సోనియాగాంధీకి పోస్టు కార్డులుసోనియాగాంధీ ఎన్నికలకు ముందు తెలంగాణ వచ్చి హామీ ఇచ్చారు కాబట్టే ప్రజలు నమ్మి కాంగ్రెస్ పార్టీని గెలిపించారని ఎమ్మెల్సీ కవిత అన్నారు. సోనియాగాంధీ హామీ ఇచ్చినట్టుగా మహిళలకు నెలకు రూ.2,500 ఇవ్వాలని, వృద్ధులు, వితంతువులు, బీడీ కార్మికులు, ఇతర పింఛన్ లబ్ధిదారులకు నెలకు రూ.4 వేలు, వికలాంగులకు నెలకు రూ.6 వేల పింఛన్ ఇచ్చేలా రేవంత్ రెడ్డికి సోనియా గాంధీ ఆదేశాలు ఇవ్వాలన్నారు. ఇందుకోసమే సోనియాగాంధీకి వేలాది పోస్టు కార్డులు రాస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలో కాంగ్రెస్ అధికారంలోకి వచ్చి 18 నెలలు పూర్తయినా ఒక్క హామీ కూడా నెరవేర్చలేదన్నారు. సోనియాగాంధీ సంతకం పెట్టిన గ్యారంటీ కార్డులను ఎన్నికలకు ముందు ఇంటింటికీ పంపి ప్రజలను మోసం చేశారన్నారు. కార్యక్రమంలో తెలంగాణ జాగృతి ప్రధాన కార్యదర్శి నవీన్ ఆచారి, నాయకులు మహేందర్, సంపత్ గౌడ్, రూప్ సింగ్, అర్చనా సేనాపతి, లలిత యాదవ్, మనోజా గౌడ్, శోభ, లావణ్య, కవిత, పరమేశ్వరి, రజిత రెడ్డి, ఈగ సంతోష్, మనోజ్ గౌడ్, నరేందర్ యాదవ్, రాము యాదవ్, మహేందర్ ముదిరాజ్ పాల్గొన్నారు.

## నేటి నుంచి ఆషాఢ మాసం బోనాలు

నిర్వహించడానికి భాగ్యనగర్ శ్రీ మహ కాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ సిద్ధమైంది. కాగా.. ఈసారి బంగారు బోనం ఏడు గుళ్లకు కాకుండా.. కేవలం మూడు దేవాలయాలకు మాత్రమే పరిమి తమవుతోంది. గోల్కొండ జగదాంబ అమ్మవా రితో పాటు సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి అమ్మవారు, బల్కంపేట ఎల్లమ్మ తల్లికి నిషా క్రాం తి బంగారు బోనాన్ని సమర్పించనుంది. ఇక విజ యవాడ శ్రీ కనకదుర్గమ్మ తల్లికి జోగిని శ్యామల బంగారు బోనాన్ని ఎత్తనుండగా... మరో జోగిని అవికా పెద్దమ్మ తల్లి, చార్మినార్, లాల్ దర్వాజా అమ్మవార్లకు బంగారు బోనాలు ఉమ్మడి దేవాల యాల ఊరేగింపు కమిటీ నిర్వహకుల ద్వారా సమర్పించనున్నారు.


**బంగారు బోనం షెడ్యూల్ ఇలా..** జూన్ 26న గోల్కొండ అమ్మవారికి సమర్పించే మొదటి బంగారు బోనంతో ఈసారి ఆషాడ మాసం బోనాల జాతర ఉత్సవాలు ప్రారంభం కానున్నాయి. సప్తమాతృకల సప్త బంగారు బోనం కార్యక్రమంలో భాగం గా గోల్కొండ ఆ మ్మవారికి మొదటి బోనం సమర్పించనున్నారు. భాగ్యనగర్ శ్రీ మహంకాళి జాతర బోనాల ఉత్సవాల ఉమ్మడి దేవాలయాల ఊరేగింపు కమిటీ తరపున శ్రీ జగదాంబికా అమ్మవా రికి పట్టు వస్త్రాలతో పాటు బంగారు పాత్రలో మొదటి బోనాన్ని సమర్పించనున్నారు. 29న విజయవాడ శ్రీ కనకదుర్గమ్మ అమ్మ వారికి 2వ బంగారు బోనం..జులై 2న బల్కంపేట అమ్మవారికి మూడో బంగారు బోనం జూలై 4 న, జూబ్లీహిల్స్ పెద్దమ్మ తల్లికి నాలుగో బోనం జూలై 10న సికింద్రాబాద్ ఉజ్జయిని మహం కాళి అమ్మవారికి 5వ, బంగారు బోనం.. 15న చార్మినార్ శ్రీ భాగ్యలక్ష్మి అమ్మవారికి ఆరో బంగారు బోనం జూలై 17న లాల్ దర్వాజా సింహ వాహిని అమ్మవారికి చివరి 7వ బంగారు బోనం సమర్పించనున్నారు.

## డ్రగ్స్ రహిత తెలంగాణే ప్రభుత్వ ధ్యేయం

మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ తో కలసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా మంత్రి పొన్నం మాట్లాడుతూ రాష్ట్రంలో మాదకద్రవ్యాల పై రాష్ట్ర ప్రభుత్వం కఠినంగా వ్యవహరిస్తుందని అన్నారు. బంగారు భవిష్యత్తు ఉన్న యువత చెడు మార్గంలో వెళ్లకుండా ఉండాలని ఆయన హితవు పలికారు. తల్లిదండ్రులు పిల్లలు చెడు మార్గంలో వెళ్లకుండా నిరంతరం పిల్లల ఆలోచనలు విధానాలను తల్లిదండ్రులు ఎప్పటికప్పుడు నిశితంగా గుర్తించాలని విజ్ఞప్తి చేశారు. తెలంగాణ ప్రభుత్వం మాదకద్రవ్యాల దుర్వినియోగం, అక్రమ రవాణా వ్యతిరేకంపై కఠినంగా వ్యవహరిస్తుందని ఆయన స్పష్టం చేశారు. పోలీస్ శాఖ లాండర్ ఆర్డర్ తో పాటు డ్రగ్స్ కేసులపై కఠినంగా వ్యవహరించాలని పోలీసులకు సూచించారు. సమాజ హితం కోసం డ్రగ్స్ నిర్మూలనకై ముందుకు రావాలని అలాగే డ్రగ్స్ వాడే వారి వివరాలను 1908 కి కాల్ చేయాలని అలాగే రాష్ట్రం నషాముక్త్ ఉండాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని, ప్రభుత్వం డి ఎడిక్షన్ సెంటర్లను ఏర్పాటు చేయటంతో వీటి ద్వారా మాదకద్రవ్యాలు వాడే వారికి చికిత్స తో పాటు అవగాహన కల్పిస్తారని మంత్రి తెలిపారు. మాదకద్రవ్యాలను నివారించటంలో రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డు కూడా వచ్చిందని మంత్రి ఈ సందర్భంగా పేర్కొన్నారు. మహిళా, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో మిషన్ పరివర్తన్ %-% నషా ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమాలు అలాగే అంతర్జాతీయ మాదక ద్రవ్యాల వినియోగం ,అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ వారోత్సవాలు నిర్దేశించిన విధంగా చేపట్టాలని మంత్రి సూచించారు. రాష్ట్ర ఎస్సీ ఎస్టీ మైనారిటీ వికలాంగులు,వయోవృద్ధుల సంక్షేమ శాఖ మంత్రి అట్లూరి లక్ష్మణ్ కుమార్ మాట్లాడుతూ పోలీసులు శాంతి భద్రతలు కాపాడుట తో పాటు మాదకద్రవ్యాల పై కూడా ప్రత్యేక నిఘా పెంచి విక్రయించే వారిపై కఠినంగా వ్యవహరించాలని సూచించారు. యువత చెడు వైపు వెళ్లకుండా మంచి మార్గాన్ని ఎంచుకొని జీవిత లక్ష్యాన్ని చేరుకోవాలని అన్నారు. మాదకద్రవ్యాల వల్ల కలిగే నష్టాలపై సూర్య తేజ నిర్మించిన షార్ట్ ఫిలిం ను యువతతో పాటు మంత్రులు ఉన్నతాధికారులు తిలకించి వాల్ పోస్టర్ ను ఈ సందర్భంగా ఆవిష్కరించారు. తదుపరి ర్యాలీని ప్రారంభించి యువత చేయి ర్యాలీలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గద్వాల విజయలక్ష్మి, శాసనసభ్యులు బీర్ల ఐలయ్య, మహిళా శిశు సంక్షేమ శాఖ ప్రధాన కార్యదర్శి అనితా రామచంద్రన్, సిపి సివి ఆనంద్, జిల్లా కలెక్టర్ హరి చందన దాసరి, వయోవృద్ధుల శాఖ సంచాలకులు శైలజ, ఎక్సైజ్ శాఖ కమిషనర్ హరి కిరణ్, అదనపు సిపి సుధీర్ బాబు, ఏడి రాజేందర్, సినీ నటుడు నిఖిల్, సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## మూతబడిన 138 స్కూళ్ల రీఓపెనింగ్

స్కూళ్లు తెరుచుకోవడంలో సక్సెస్ అయింది. జీరో అడ్మిషన్లతో మూతపడిన స్కూళ్లు పిల్లల రాకతో మళ్లీ కళకళలాడనున్నాయి. విద్యాశాఖ వినూత్న కార్యక్రమాలతో జీరో అడ్మిషన్లతో మూతబడ్డ స్కూళ్లను రీఓపెన్ చేయడంలో అధికారులు సక్సెస్ అయ్యారు. ఇలా రాష్ట్ర వ్యాప్తంగా పలు జిల్లాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గానూ 138 స్కూళ్లు తెరుచుకున్నాయి. ఈ స్కూళ్లలో 1224 మంది విద్యార్థులు చేరారు.



**ఒక్కరే విద్యార్థి...** రంగారెడ్డి జిల్లా ఆమన్గల్ మండలంలో దయాల్ బోడు తండా, కొత్తూర్ మండలం అక్కివానిగూడ, మాడ్గుల్ మండలం తోడెలుగుండుతండా, ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం ఒంటిగుడిసెతండా లోని మండల పరిషత్ ప్రాథమిక పాఠశాలల్లో ఒక్క అడ్మిషన్ మాత్రమే నమోదైంది. మూత బడిన పాఠశాలలు రీఓపెనింగ్ చేయడం విషయంలో ప్రభుత్వం సంకల్పం మంచిదే అయినప్పటికీ విద్యార్థుల కోసం టీచర్లా, టీచర్ల కోసం విద్యార్థులా అన్న చందంగా ఉందని పలువురు విద్యా నిపుణులు అభిప్రాయపడుతున్నారు. మరికొన్ని పాఠశాలల్లో ఇద్దరు విద్యార్థులు మాత్రమే అడ్మిషన్ తీసుకున్నారు. కొన్నింటిలో ముగ్గురు ఉన్నారు. మొత్తంగా చూస్తే పట్టుమని పది విద్యార్థులు కూడా లేని పాఠశాలలు చాలా ఉన్నాయి.

## రాబోయే 25ఏండ్లను దృష్టిలో ఉంచుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సెక్రటరీ ఇలంబర్తి, హెచ్ఎండీఏ కమిషనర్ సర్ఫరాజ్ అహ్మద్, జీహెచ్ఎంసీ కమిషనర్ ఆర్వీ. కర్ణన్, ఎఫ్సీడీఏ కమిషనర్ కె. శశాంక, జలమండలి ఎండీ అశోక్ రెడ్డి, ఎంఆర్డీసీఎల్ ఎండీ ఈవీ.నర్సింహారెడ్డి, మెట్రో ఎండీ ఎన్వీఎస్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.అదనపు కలెక్టర్లు వారంలో రెండు ప్రభుత్వ పాఠశాలలు సందర్శించాలి..తెలంగాణలో విద్యా వ్యవస్థను మరింత పటిష్ఠం చేయాలని సీఎం రేవంత్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. అదనపు కలెక్టర్లు వారంలో కనీసం రెండు ప్రభుత్వ పాఠశాలలను సందర్శించాలని సీఎం సూచించారు. కమాండ్ కంట్రోల్ కార్యాలయంలో విద్యాశాఖపై సీఎం సమీక్ష నిర్వహించారు. ఈ ఏడాది ప్రైవేటు పాఠశాలల నుంచి 48 వేల మంది విద్యార్థులు ప్రభుత్వ బడుల్లో చేరారని సీఎంకు అధికారులు వివరించారు. పెరిగిన విద్యార్థులకు అనుగుణంగా నూతన గదులు నిర్మించాలని సీఎం రేవంత్‌రెడ్డి ఆదేశాలు జారీ చేశారు. ప్రత్యేక అవసరాలున్న పిల్లలకు అవసరమైన వసతులను పాఠశాలల్లో కల్పించాలని, గ్యాస్.. కట్టెల పొయ్యిల బాధ లేకుండా మధ్యాహ్న భోజనం తయారు చేసే మహిళలకు సోలార్ కిచెన్లు ఏర్పాటుపై వెంటనే దృష్టి పెట్టాలని సూచించారు.

పదో తరగతిలో ఉత్తీర్ణలవుతున్న విద్యార్థులకు, ఇంటర్‌లో చేరుతున్న విద్యార్థుల సంఖ్యకు మధ్య తేడా ఎందుకు ఎక్కువగా ఉందని అధికారుల్ని ప్రశ్నించారు. పదోతరగతి ఉత్తీర్ణులైన విద్యార్థులంతా ఇంటర్‌లో చేరేలా చూడాలన్నారు. ఇంటర్ తర్వాత జీవనోపాధికి అవసరమైన స్కిల్డ్ కోర్సుల్లో శిక్షణ పొందొచ్చని, తద్వారా వారి జీవితానికి ఢోకా ఉండదని సీఎం అభిప్రాయపడ్డారు. ఈ సమావేశంలో సీఎం సలహాదారుడు వేం నరేందర్‌రెడ్డి, విద్యాశాఖ ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

## స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు

ఈ కేసులో స్టేషన్ బెయిల్ ఇచ్చేందుకు ఎస్సై-2 రామచందర్ జి.. వెంకటయ్యను రూ.20 వేలు లంచం ఇవ్వాలని డిమాండ్ చేశారు. దీంతో అతను మంగళవారం ఏసీబీ అధికారులను ఆశ్రయించారు. బుధవారం రాత్రి 8 గంటల ప్రాంతంలో బాధితుడు మహబూబ్‌నగర్ కూడలి నుంచి ఫోన్ చేయగా పోలీస్ స్టేషన్‌కు రమ్మని చెప్పి.. ఆవరణలో రూ. 10వేలు ఎడమ చేతితో తీసుకుని ఎడమ జేబులో పెట్టుకుని పోలీస్ స్టేషన్ లోపలికి వెళ్లి కూర్చున్నారు. అప్పటికే అక్కడికి చేరుకున్న ఏసీబీ అధికారులు వెంటనే స్పందించి రెడ్ హ్యాండెడ్‌గా పట్టుకున్నారు. ఈ మేరకు నిందితుడు ఎం. రామచందర్ జిని గురువారం హైదరాబాద్‌లోని నాంపల్లి కోర్టులో హాజరు పరచనున్నట్లు డీఎస్పీ తెలిపారు. 22 మార్చి 2024న బదిలీపై కల్వకుర్తికి వచ్చిన రామచందర్ జి.. మరో 11 నెలల్లో పదవీ విరమణ చేయనున్నట్లు సమాచారం.

## ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటులేదు

"ప్రజావేదిక కూల్చివేతతో గత ప్రభుత్వం విధ్వంస పాలనకు తెరతీసింది.

ఎమర్జెన్సీని మించిన నియంతృత్వ పాలన గత ఐదేళ్లు చూశాం. ప్రజాస్వామ్యంలో నియంతలకు, విధ్వంసకారులకు చోటు లేదు. నియంతలకు చోటులేదని ఓటుహక్కు ద్వారా ప్రజలు చాటిచెప్పారు. కూల్చివేత నేతలను పం పించి.. పునర్నిర్మాణ బాధ్యతలు మాకు ఇచ్చారు. రాష్ట్ర పురోగతి కోసం కసి, పట్టుదలతో పనిచేస్తున్నాం" అన్నారు.

**అందుకు జగనే ఓ కేస్ స్టడీ..**

"పాలన ఎలా ఉండకూడదో ఎమర్జెన్సీ ఒక కేస్ స్టడీ.. పాలకుడు ఎలా ఉండకూడదో జగన్ ఒక కేస్ స్టడీ. విధ్వంస పాలనను అంతం చేసేందుకే పవన్, నేను చేతులు కలిపాం. రాష్ట్ర పునర్నిర్మాణ అడుగులకు ప్రధాని మోదీ సహకరించారు. చీకటి రోజులను గుర్తు పెట్టుకుంటేనే మంచి చెడు బేరీజు వేయగలం. నాడు ఎమర్జెన్సీతో ప్రజాస్వామ్య హక్కులను కాలరాశారు. ఎన్టీఆర్ ప్రభుత్వాన్ని కూలదోస్తే తిరిగి గద్దెనెక్కడం ప్రజాస్వామ్య విజయం" అని చంద్రబాబు అన్నారు.

## ప్రజాస్వామ్యానికి చీకటియుగం 'ఎమర్జెన్సీ'

ఆమోదం తెలిపింది. ఎమర్జెన్సీ బాధితులకు నివాళిగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన క్యాబినెట్.. అత్యవసర పరిస్థితికి వ్యతిరేకంగా తీర్మానాన్ని ఆమోదించింది. శుభాంశు శుక్లాతో కూడిన మిషన్ విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ చేసిన మరో తీర్మానానికి ఆమోదం తెలిపిన మంత్రివర్గం పుణె, ఆగ్రాలలో పలు ప్రాజెక్టులకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది.

- ఇంటర్నేషనల్ పొటాటో సెంటర్‌లో భాగంగా రూ.111.5 కోట్లతో దక్షిణాసియా ప్రాంతీయ పరిశోధనా కేంద్రాన్ని ఆగ్రాలో ఏర్పాటుకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది.
- పుణె మెట్రో రైలు విస్తరణకు కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. రూ.3,626 కోట్ల వ్యయంతో నిర్మాణం చేపట్టేందుకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చింది.
- ఝార?ండ్‌లోని ఝరియా బొగ్గు గనుల నిర్వాసితుల పునరావాసానికి (ఝరియా మాస్టర్ ప్లాన్) రూ.5,940 కోట్లు కేటాయించింది. నిర్వాసిత కుటుంబాలకు ఆర్థిక స్వావలంబన కల్పించడం కోసం నైపుణ్య శిక్షణ, స్థిరమైన జీవనోపాధి మార్గాలు చూపడం వంటివి ఇందులో ఉన్నాయి.
- శుభాంశు శుక్లాతో కూడిన వ్యోమగాముల బృందం విజయవంతంగా అంతరిక్షంలోకి ప్రవేశించడాన్ని స్వాగతిస్తూ చేసిన తీర్మానానికి కేంద్ర క్యాబినెట్ ఆమోదం తెలిపింది. 140కోట్ల భారతీయుల ఆశయాలను ఆయన మోసుకెళ్లారని, ఈ సందర్భంగా శుభాంశుతోపాటు ఇతర వ్యోమగాములకు అభినందనలు తెలిపింది.
- ఎమర్జెన్సీకి వ్యతిరేకంగా పోరాడిన బాధితులకు సంఘీభావంగా రెండు నిమిషాల పాటు మౌనం పాటించిన క్యాబినెట్.. వారి త్యాగాలను గౌరవించేందుకు కట్టుబడి ఉన్నామని తెలిపింది. ఈ ఏడాదితో సంవిధాన్ హత్యా దివాస్‌కు 50ఏళ్లు పూర్తైందని పేర్కొంది.

## మెట్రో ఫేజ్-2కు కేంద్రం మొండిచేయి

నరేంద్ర మోడీ అధ్యక్షతన జరిగిన కేంద్ర కేబినెట్లో హైదరాబాద్ మెట్రో రైల్ ఫేజ్-2 ప్రాజెక్టుకుగ్రీన్ సిగ్నల్ వస్తుందని ఆశించామని, ఈ విషయంలో మరోసారి రాష్ట్రానికి మొండిచేయి ఎదురైందని ఆవేదన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో ప్రజా రవాణా వ్యవస్థను బలోపేతం చేసేందుకు మెట్రో ఫేజ్-2 (ఫేజ్ %××%-ఎ, %××%-బి) కీలకమని, దీనిపై కేంద్రం వెంటనే నిర్ణయం తీసుకోవాలని డిమాండ్ చేశారు. ఫేజ్ %××%-ఎ కింద 76.4 కిలోమీటర్ల మేర 5 కారిడార్లను రూ.24,269 కోట్లతో నిర్మించేందుకు ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. ఫేజ్ %××%-బి కింద జేబీఎస్ నుంచి మేడ్చల్, శామీర్‌పేట్ మార్గాలకు జాయింట్ వెంచర్‌గా, జైకా, ఏడీబీ నిధులతో, పీపీపీ పద్ధతిలో నిర్మాణం చేపట్టాలని రాష్ట్ర ప్రభుత్వం సిద్ధంగా ఉందని వెల్లడించారు. సీఎం రేవంత్ రెడ్డి జూన్ 19న కేంద్ర మంత్రి మనోహర్ లాల్ ఖట్టర్‌తో భేటీలో ఈ అంశాన్ని ప్రస్తావించినప్పటికీ, కేంద్ర కేబినెట్ సమావేశంలో ఈ ప్రాజెక్టుపై నిర్ణయం లేకపోవడం రాష్ట్ర ప్రజలను నిరాశపరిచిందని శ్రీధర్ బాబు విమర్శించారు. దేశ జీడీపీలో తెలంగాణ కీలక పాత్ర పోషిస్తోందని తెలిపిన మంత్రి శ్రీధర్ బాబు.. హైదరాబాద్ వంటి అభివృద్ధి చెందిన నగరం దేశ ఆర్థిక వృద్ధికి దోహదపడుతుందని, అటువంటి నగరంలో మెట్రో విస్తరణ జాతీయ ఆర్థిక ప్రాధాన్యత కలిగిన అంశమని, కేంద్రం ఈ ప్రాజెక్టుకు ప్రాధాన్యత ఇవ్వాలని కోరారు.

## మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ..

**నలుగురు కీలక సభ్యుల అరెస్ట్**

**10 కిలోల ఐఇడీ బాంబు, డిటోనేటర్లు, మందుగుండు సామగ్రిని స్వాధీనం**



**విశ్వంభర, నేషనల్ బ్యూరో:** ఛత్తీస్‌గఢ్‌లోని సుర్గుజా జిల్లా పరిధిలోని పర్సేఘడ్‌లో పోలీసులు బుధవారం నలుగురు మావోయిస్టులను అరెస్టు చేశారు. అరెస్టయినవారు సంజయ్ కొర్రామ్, సంతోష్ కుమార్, సురేష్, మనోజ్‌లుగా పోలీసులు గుర్తించారు. వీరిపై గతంలో రాష్ట్రంలోని వివిధ ప్రాంతాల్లో పోలీసు వాహనాలను లక్ష్యంగా చేసుకొని ఐఈడీ బాంబులతో దాడులు చేసిన ఆరోపణలు ఉన్నాయి. పర్సేఘడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టుల కదలికలపై రహస్య సమాచారం అందుకున్న పోలీసులు, ఛత్తీస్‌గఢ్ ఆర్మ్డ్ ఫోర్స్, సెంట్రల్ రిజర్వ్ పోలీస్ ఫోర్స్ సంయుక్త ఆపరేషన్‌లో ఈ అరెస్టులు చేపట్టారు. ఈ ఆపరేషన్‌లో 10 కిలోల ఐఇడీ బాంబు, డిటోనేటర్లు, ఇతర మందుగుండు సామగ్రిని స్వాధీనం చేసుకున్నారు. అరెస్టయిన మావోయిస్టులు బస్తర్ ప్రాంతంలో జరిగిన అనేక దాడుల్లో పాల్గొన్నారని, సుర్గుజా, బలరాంపూర్ జిల్లాల్లో మావోయిస్టు కార్యకలాపాలను విస్తరించేందుకు ప్రణాళికలు రచిస్తున్నారనిసుర్గుజా ఎస్పీ విజయ్ అగర్వాల్ తెలిపారు.

## కుటీర పరిశ్రమలను ప్రోత్సహిస్తాం

**చేతి వృత్తులు, కళాకారుల ఉత్పత్తులు సమాజానికి ఎంతో ఉపయోగం**

**ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంది**

**పర్యావరణహితమైన ఉత్పత్తులు కొనుగోలు చేయాలి**

**చేతి వృత్తుల వారికి చేయూతనివ్వాలి**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క**



**విశ్వంభర, తెలంగాణ బ్యూరో :**

ఉపాధి, ఆదాయాన్ని సృష్టించే కుటీర పరిశ్రమలను ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు తెలిపారు. బుధవారం ట్యాంక్ బండ్ పై బీసీ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన బిసి చేతి వృత్తి కళాకారుల ఉత్పత్తుల ప్రదర్శన, అమ్మకానికి సంబంధించిన స్టాల్స్ ను ప్రారంభించిన అనంతరం డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మీడియాతో మాట్లాడారు. చేతివృత్తులు, కళాకారుల ఉత్పత్తులు సమాజానికి పెద్ద ఎత్తున ఉపయోగపడతాయి అన్నారు. చేతి వృత్తుల ఉత్పత్తులను ప్రోత్సహించి ఆరోగ్య తెలంగాణ నిర్మాణానికి ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉందని డిప్యూటీ సీఎం తెలిపారు.ఈనెల 25 నుంచి 29 వరకు ఈ ఎగ్జిబిషన్ కొనసాగుతుందని, హైదరాబాద్ నగరానికి చెందిన వారే కాకుండా ఇతర జిల్లాల నుంచి కుటీర పరిశ్రమలకు సంబంధించిన ఉత్పత్తుల ప్రదర్శన జరుగుతుందని ఈ ఎగ్జిబిషన్ ను రాష్ట్ర ప్రజలు ఉపయోగించుకోవాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క కోరారు. ఈ ప్రదర్శనను తిలకించి నచ్చిన వస్తువులు, పర్యావరణహితమైన ఆరోగ్యానికి ఎంతో మేలు చేసే ఉత్పత్తులు కొనుగోలు చేసి చేతి వృత్తుల వారికి చేయూతనివ్వాలని రాష్ట్ర ప్రజలకు డిప్యూటీ సీఎం సూచించారు. బిసి కార్పొరేషన్ల పై ప్రత్యేక దృష్టి సారించి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని ప్రజా ప్రభుత్వం నిధులు కేటాయిస్తుందని తెలిపారు. ఈ ప్రదర్శనలో కుమ్మరులు తయారుచేసిన మట్టి పాత్రలు మేదరి వారు తయారు చేసిన వెదురు వస్తువులు పూసల వారి సామగ్రి అదే విధంగా పోచంపల్లి, గద్వాల, నారాయణపేట మొదలైన చేనేత ఉత్పత్తులు గౌడ అన్నలతో ఏర్పాటుచేసిన నీరా ఉత్పత్తులు, వారు తయారు చేసిన వస్తువులను డిప్యూటీ సీఎం ఆసాంతం పరిశీలించి వివరాలు అడిగి తెలుసుకున్నారు. బెస్త సోదరులచే ఏర్పాటుచేసిన చేపల వంటకాలను మంత్రులు పొన్నం ప్రభాకర్, వాకిటి శ్రీహరి లతో కలిసి డిప్యూటీ సీఎం ఆరగించారు.

## రోడ్డు ప్రమాదాలలో ద్విచక్ర వాహన చోదకుల మరణాలను తగ్గించడమే స్పెషల్ డ్రైవ్ ల ముఖ్య ఉద్దేశం, గత 4 రోజులలో 1,949 మందికి రూ.3,12,855/- జరిమానా

**మాకోసం కాదు - మీకోసం, మీ కుటుంబం కోసం హెల్మెట్ ధరించండి**

**జిల్లా ఎస్పీ డాక్టర్ శబరీష్.పి ఐపిఎస్**

**ములుగు ప్రతినిధి జూన్ 25 :** ములుగు జిల్లా వ్యాప్తంగా ద్విచక్ర వాహన చోదకుల హెల్మెట్ ధారణ పై ములుగు జిల్లా లోని అన్ని పోలీస్ స్టేషన్ ల పరిధిలో జిల్లా పోలీసులు స్పెషల్ డ్రైవ్ లు నిర్వహిస్తున్నట్లు జిల్లా ఎస్పీ డాక్టర్ శబరిష్.పి ఐపిఎస్ ఒక ప్రకటనలో తెలియజేశారు.ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ మాట్లాడుతూ ములుగు జిల్లాలో రోడ్డు భద్రత నియమాలపై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా, కార్యక్రమాల ద్వారా అవగాహన సదస్సులు నిర్వహిస్తున్నట్లు తెలియ జేశారు. ఇటీవల కాలంలో జరిగినటువంటి రోడ్డు ప్రమాదాలను పరిశీలించగా ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులు హెల్మెట్ ధరించకపోవడం వలన అధిక మరణాలు సంభవించినట్లు తాము గమనించినట్లు తెలిపారు. ఇట్టి విషయాన్ని దృష్టిలో పెట్టుకొని ప్రజలలో ముఖ్యంగా ద్విచక్ర వాహన చోదకులలో మార్పు తెచ్చే విధంగా స్పెషల్ డ్రైవ్ లు నిర్వహించాలని జిల్లా

## మాదకద్రవ్యాల నిర్మూలన సందర్భంగా చేపట్టిన వారోత్సవాలలో భాగంగా విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు

**-వెంకటాపూర్ ఎస్ఐ చల్లా రాజు**

**ములుగు ప్రతినిధి జూన్ 25 :**మాదకద్రవ్యాల నిర్మూలన వారోత్సవాలలో భాగంగా బుధ వారం ములుగు జిల్లా వెంకటా పూర్ ఎస్ఐ చల్లా రాజు నేతృత్వం లో పోలీసులు మండలం లోని వివిధ పాఠశాలలకు చెందిన విద్యార్థినీ, విద్యార్థులకు వ్యాసరచన డ్రాయింగ్ పోటీలను నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్ఐ చల్లా రాజు విద్యార్థినీ, విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. మాదక ద్రవ్యాలు వాడడం వలన ఆరోగ్యంపై పడే ప్రభావం, వ్యాధుల సంక్రమణ, చదువులకు దూరం అయ్యే ప్రమాదం గురించి వివరించారు. మాదకద్రవ్యాలు తీసుకుంటే ఆరోగ్యంతో పాటు పోలీస్ కేసులు నమోదు అవుతాయని, ప్రభుత్వ ఉద్యోగాలు కోల్పోయే ప్రమాదం ఉందని, భవిష్యత్తులో విదేశాలకు కూడా వెళ్లలేని పరిస్థితి ఉంటుందని తెలిపారు. అలాగే వ్యాసరచన డ్రాయింగ్ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు నేడు గురువారం ములుగు జిల్లా కేంద్రంలో ఎస్పీ చేతుల మీదుగా బహుమతి ప్రధానం జరుగుతుందన్నారు.

## యాంటీ డ్రగ్ డే సందర్భంగా ములుగు పోలీస్ ఆధ్వర్యంలో వ్యాస రచన పెయింటింగ్ పోస్టర్ తయారుచేయు పోటీలు

**ములుగు ప్రతినిధి జూన్ 25** యాంటీ డ్రగ్ డే సందర్భంగా ములుగు మండలంలోని విద్య సంస్థలోని విద్యార్థులకు డ్రగ్స్ ద్వారా వచ్చే దుష్ప్రభావాలపై వ్యాస రచన పోటీలు పెయింటింగ్ (పోస్టర్ తయారు చేయు) పోటీలు నిర్వహించడం జరిగింది. ఇట్టి కార్యక్రమం ఉద్దేశించి ములుగు ఎస్సై సి హెచ్ వెంకటేశ్వర రావు మాట్లాడుతూ యాంటీ డ్రగ్ క్యాంపయన్ వన్ వీక్ కార్యక్రమంలో భాగంగా విద్యార్థులకు వ్యాస రచన పెయింటింగ్ పోటీలు నిర్వహించడం ముఖ్య ఉద్దేశం